ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 05.10.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సంచార జాతులు, సంచార సమూహాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు అన్నారు.

2. 18వ విడత PM-KISAN సమ్మాన్ నిధి కింద దాదాపు 9.4 కోట్ల మంది రైతులకు 20 వేల కోట్ల రూపాయలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ పంపిణీ చేశారు.

3. ఈశాన్య ప్రాంతాలు దేశానికి గుండె , ఆత్మ వంటివని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ అన్నారు.

4. భారత రాజ్యాంగం ఛత్రపతి శివాజీ మహారాజ్ భావజాలం , విలువలకు అనువాదమని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు.

**REV. EVE PM MAHARASHTRA**

సంచార జాతులు, సంచార వర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు అన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం , చేపట్టే విధానం వికసిత్ భారత్ కి అంకితం అయ్యాయని, ఈ దృక్పథానికి రైతులే ప్రధాన పునాది అని కూడా నరేంద్రమోదీ పేర్కొన్నారు. దాదాపు 23 వేల 300 కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ , పశుసంవర్ధక రంగాల కార్యక్రమాలను ప్రారంభించేందుకు మహారాష్ట్రలోని వాషిమ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బంజారా సామాజిక వర్గం గొప్ప వారసత్వాన్ని ప్రదర్శించే

బంజారా విరాసత్ మ్యూజియంను వాషిమ్‌లోని పోహరాదేవిలో ప్రధాన మంత్రి ప్రారంభించారు. ఈ నాలుగు-అంతస్తుల మ్యూజియంలో 13 గ్యాలరీలు ఉన్నాయి. బంజారా వారసత్వాన్ని వారి ప్రాచీన నాయకులు, ఉద్యమం చిత్రాలను సంస్కృతి, సంప్రదాయాలను ఈ మ్యూజియంలో ప్రదర్శిస్తున్నారు. సంచార జాతులను అభివృద్ధి చేసే లక్ష్యంతో చేపట్టిన మహారాష్ట్ర సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా తండా సమృద్ధి అభియాన్‌ను ప్రధాన మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు.

**REV. EVE PM MAHARASHTRA - 1**

కాగా, దాదాపు 20 వేల కోట్ల రూపాయల విలువైన PM-KISAN సమ్మాన్ నిధి 18వ విడత కింద దాదాపు 9.4 కోట్ల మంది రైతులకు మోదీ పంపిణీ చేశారు. అదే సమయంలో , మహారాష్ట్రలోని 90 లక్షల మంది రైతుల కు రాష్ట్ర నమో షెట్కారీ మహాసమ్మాన్ యోజన కింద 1,900 కోట్ల రూపాయలను పంపిణి చేశారు. 1,300 కోట్ల రూపాయల టర్నోవర్ కలిగి ఉన్న 9 వేల 200 రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో పాటు 1,920 కోట్ల రూపాయల విలువైన 7 వేల 500 వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి ప్రాజెక్ట్‌లను కూడా అంకితం చేశారు . ఈ సందర్భంగా ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ , దేశ ఆర్థిక పురోగతికి నేతృత్వం వహించే అపారమైన సామర్థ్యాలు మహారాష్ట్రకు ఉన్నాయని, పేదలు, రైతులు, కార్మికులు, దళితులు, బడుగు బలహీనవర్గాలకు సాధికారత లభించడానికి బలంగా ప్రచారం చేసినప్పుడే ఇది సాకారం అవుతుందని అన్నారు.

**NSD**

**PM-KHADI INDIA**

ఖాదీ విక్రయాల్లో సరికొత్త రికార్డు సాధించడం మంచి విజయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. దేశవాసుల్లో స్వదేశీ పట్ల వేగంగా పెరుగుతున్న ఆసక్తి, అభిమానం కొనియాడదగ్గ విషయమని వ్యాఖ్యానించారు. గాంధీ జయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని ఖాదీ భవన్‌లో కేవలం ఒక్కరోజులోనే 2 కోట్ల 1 లక్షల 37 వేల రూపాయల విలువైన ఉత్పత్తులను విక్రయించి ఖాదీ ఇండియా రికార్డు స్థాయిలో అమ్మకాలు సాధించింద ని సామాజిక మాధ్యమ

వేదికగా ప్రధానమంత్రి పేర్కొన్నారు.

NSD

**REV. HARYANA VOTER TURN OUT**

హర్యానాలో 90 నియోజకవర్గాల్లో ఈరోజు ఒకే దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరిగింది. సాయంత్రం 5 గంటల వరకు 61 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. రెండు కోట్ల మూడు లక్షల మంది ఓటర్లు 1,031 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 వేల 632 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, సజావుగా ఓటింగ్ జరిగేలా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్‌కాస్టింగ్ సౌకర్యంతో పాటు తగిన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి పంకజ్ అగర్వాల్ తెలిపారు.

NSD

**VICE-PRES - NORTHEAST**

ఈశాన్య ప్రాంతాలు దేశానికి గుండె , ఆత్మ వంటివని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ అన్నారు. కొత్త ఢిల్లీలో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో ధంఖర్ ప్రసంగిస్తూ ... ఈశాన్య ప్రాంతం కేవలం భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదని, భారతదేశ సారాంశాన్ని ప్రతిబింబించే సంస్కృతులు , సంప్రదాయాలు, సహజ సౌందర్యాలు శక్తివంతమైన వారసత్వ సంపదకు నిలయమని ఉద్ఘాటించారు. ఈ ప్రాంతం గొప్ప ఆధ్యాత్మిక ప్రాంతమని, సహజ వారసత్వం , శక్తివంతమైన సంస్కృతి, ప్రత్యేక వంటకాలు, ప్రజల శక్తిని తాను అభిమానిస్తానని ఉప రాష్ట్రపతి అన్నారు.

NSD

**DRDO- VSHORADS**

రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ ( DRDO) రాజస్థాన్‌లోని పోఖ్రాన్ పరీక్షా ప్రయోగ క్షేత్రంలో మూడు విమానాలకు 4వ తరం అతి స్వల్ప లక్ష్య వైమానిక రక్షణ వ్యవస్థను (VSHORADS) అమర్చి జరిపిన పరీక్షా ప్రయోగాలు విజయవంతంగా ముగిసాయి. గత రెండు రోజులలో

నిర్వహించిన పరీక్షలు , గరిష్ట పరిధి , గరిష్ట ఎత్తులో అంతరాయానికి సంబంధించిన చాలా క్లిష్టమైన ప్రమాణాలను ప్రదర్శిస్తూ , హై-స్పీడ్ లక్ష్యాలకు భిన్నంగా నిర్వహించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ విజయవంతమైన అభివృద్ధి పరీక్షా ప్రయోగంలో పాల్గొన్న DRDO, సాయుధ దళాలు , రక్షణ పరిశ్రమను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా అభినందించారు. ఆధునిక సాంకేతికతలతో కూడిన ఈ కొత్త క్షిపణి గగనతల ముప్పులను అరికట్టడంలో సాయుధ దళాలకు మరింత సాంకేతిక ప్రోత్సాహాన్ని ఇస్తుందని ఆయన అన్నారు.

NSD

**RAHUL GANDHI-SHIVAJI IDEOLOGY**

భారత రాజ్యాంగం ఛత్రపతి శివాజీ మహారాజ్ భావజాలం , విలువలకు అనువాదమని, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో శివాజీ మహరాజ్ విగ్రహాన్ని రాహుల్ గాంధీ ఆవిష్కరించి అనంతరం సభలో మాట్లాడుతూ... ఛత్రపతి శివాజీ తన జీవితాంతం ఆచరించిన పోరాట విలువలను మనం కాపాడుకోకపోతే ఆయన విగ్రహాలను నిర్మించడంలో అర్థం లేదని వ్యాఖ్యానించారు. గొప్ప మరాఠా పాలకుడు అయిన చత్రపతి శివాజీ నెలకొల్పిన విలువలను , భారత రాజ్యాంగాన్ని కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని రాహుల్ గాంధి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ రమేష్ చెన్నితాల , కొల్హాపూర్ ఎంపీ ఛత్రపతి షాహూ మహారాజ్ , మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నానా పటోలే, తదితరులు పాల్గొన్నారు.

NSD

**ISRAEL STRIKES TRIPOLI**

ఉత్తర లెబనాన్ నగరమైన ట్రిపోలీని లక్ష్యంగా చేసుకు ని ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపింది. ప్రస్తుత ఉద్రిక్తతల మధ్య ఈ నగరంపై ఇజ్రెయెల్ మొదటిసారిగా దాడి చేసింది. ఇజ్రాయెల్ దళాలు దక్షిణ లెబనాన్‌లో కొత్త భూ తల దాడులు చేయడానికి సిద్దమైంది. ఈ

ప్రాంతంలో పెరుగుతున్న శత్రుత్వాల మధ్య పరిస్థితి తీవ్రతరం అవుతోంది. ఇజ్రాయెల్ లెబనాన్‌పై వైమానిక దాడులను తీవ్రతరం చేసింది . కాగా, ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దు ఆవలికి సైనిక కార్యకలాపాలను విస్తరించి, తీవ్రవాద సంస్థ హిజ్బుల్లాను తుద ముట్టించేందుకు కాల్పులు జరుపుతోంది. ఇజ్రాయెల్ ఇటీవలి దక్షిణ బీరుట్‌లోని హిజ్బుల్లా బలగాలను లక్ష్యంగా చేసుకుని బాంబు దాడులు జరిపిన సంగతి తెలిసిందే.

NSD

GOA TRAIN:

గోవా లోని వాస్కోడగామా - సికింద్రాబాద్ ల మధ్య కొత్త రైలు సేవను కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి కిషన్ రెడ్డి రేపు జెండా ఊపి ప్రారంభిస్తారు . సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో జరిగే కార్యక్రమాల్లో ఈ కొత్త రైలును ఆయన ప్రారంభిస్తా రని దక్షిణ మధ్య రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది. వారానికి రెండుసార్లు నడిచే ఈ రైలు వల్ల తెలంగాణకి గోవా కి మధ్య ప్రయాణ సౌలభ్యం ఏర్పడి పర్యాటకం , విద్యా , వ్యాపారం మొదలైన కార్యకలాపాల కోసం ప్రయాణించే వారికి మంచి అనుసంధానం ఏర్పడనుంది. రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి , అధికారులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని దక్షిణ మధ్య రైల్వే తెలియజేసింది.

**CHESS:**

ఈనెల 19న సెర్బియాలో జరుగనున్న యురోపియన్ చదరంగం క్లబ్ లో అమయ అగర్వాల్, అనయ్ అగర్వాలు ఆడబోతున్నారని , ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ టోర్నమెంట్లో వారు తమ ప్రతిభను ప్రదర్శించారని ఏకాగ్ర చెస్ అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు , ఛీఫ్ కోచ్ చైతన్య తెలిపారు. ప్రపంచ ఛాంపియన్ల తో పాటు దిగ్గజ క్రీడాకారులు ఆడే ఈ టోర్నమెంట్లో అమయ, అనయ్ లు తప్పక విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## REV. EVE PM MAHARASHTRA

Prime Minister Narendra Modi has said today that the Central government is committed to the development of nomadic tribes and communities. Mr. Modi also stated that every decision and policy of the government is dedicated to Viksit Bharat (Developed India), and farmers are a major foundation of this vision. He was speaking at an event in Washim, Maharashtra, to launch various initiatives related to the agricultural and animal husbandry sectors, worth around 23,300 crore rupees. The Prime Minister also inaugurated the Banjara Virasat Museum in Poharadevi, Washim, showcasing the rich heritage of the Banjara community. This four-story museum features 13 galleries highlighting the Banjara legacy through portraits of its leaders and movement. He urged people to visit the museum to learn about the community's culture and tradition. The Prime Minister mentioned Maharashtra's Sant Sevalal Maharaj Banjara Tanda Samruddhi Abhiyan, aimed at developing nomadic communities.

Mr. Modi disbursed the 18th installment of the PM-KISAN Samman Nidhi, worth about 20,000 crore rupees, to around 9.4 crore farmers. simultaneously, 90 lakh farmers in Maharashtra received more than 1,900 crore rupees under the state's Namo Shetkari Mahasamman Yojana. More than 7,500 Agriculture Infrastructure Fund projects worth 1,920 crore rupees were also dedicated, along with 9,200 Farmer Producer Organizations with a combined turnover of 1,300 crore rupees.

Addressing the gathering, the Prime Minister said that Maharashtra has immense potential to lead the country's economic progress, and this can become a reality only when the campaign for the empowerment of the poor, farmers, laborers, Dalits, and the underprivileged continues strongly.

<><><>PTI/CB/DHANANJAY WANKHEDE/NAGPUR/MAIL/1550 HRS HRS.

**REV. HARYANA VOTER TURN OUT**

In Haryana, voting is underway for the single-phase Assembly Elections on 90 constituencies. A voter turnout of 61 percent was recorded up to 5 PM. The polling, which began at 7 in the morning, will conclude at 6 in the evening. Over two crore three lakh voters will decide the fate of 1,031 candidates. A total of 20,632 polling stations have been set up across the State. Chief Electoral Officer of the state, Pankaj Agarwal said, adequate security arrangements have been made at all polling stations along with webcasting facility to ensure free, fair, and smooth voting.

CB/1747 HRS

**PM-KHADI INDIA**

Prime Minister Narendra Modi today hailed the new record of Khadi sales as an encouraging achievement. In a social media post, he remarked on the rapidly growing trend towards Swadeshi among the countrymen. Khadi India achieved record sales, with products worth 2 crore 1 lakh 37 thousand rupees sold in just one day at the Khadi Bhawan in New Delhi on the occasion of Gandhi Jayanti.

**VICE-PRES - NORTHEAST**

Vice-President Jagdeep Dhankhar today said that the Northeast is the heart and soul of the country. Addressing a private event in New Delhi, Mr. Dhankhar emphasized that the Northeast is not just a geographic region but a vibrant tapestry of cultures, traditions, and natural beauty that embodies the essence of India. The Vice-President said, the region's rich spiritual and natural heritage and expressed his admiration for its vibrant culture, exquisite cuisine, and the energy of its people. Mr. Dhankhar also highlighted the recent recognition of Assamese as one of the classical languages. He said that this designation carries a positive ripple effect, showcasing the rich cultural heritage and diversity of the nation. Speaking about the media, Vice-President Dhankhar urged them to be ambassadors of the Northeast and to champion the region's potential in tourism and development.

**RAHUL GANDHI-SHIVAJI IDEOLOGY**

Congress leader Rahul Gandhi today said that the Constitution of India is a translation of Chhatrapati Shivaji Maharaj's ideology and values, shaped by the soil and people of Maharashtra. Mr Gandhi unveiled a statue of Chhatrapati Shivaji Maharaj in Kolhapur, Maharashtra. Addressing the gathering, he remarked that building statues is of little significance if we do not uphold the values for which Chhatrapati Shivaji Maharaj fought throughout his life. This very ideology, he asserted, is in opposition to those who seek to undermine the Constitution. He criticised the Mahayuti government in Maharashtra over the controversy surrounding the collapse of a statue of Chhatrapati Shivaji Maharaj in Malvan, urging Congress party workers to strive towards safeguarding the great Maratha ruler's values and the Indian Constitution. Present at the event were Maharashtra Congress in-charge Ramesh Chennithala, Kolhapur MP Chhatrapati Shahu Maharaj,

President of the Maharashtra Pradesh Congress Committee Nana Patole, Congress Legislative Party leader Balasaheb Thorat, Leader of the Opposition in the Maharashtra State Assembly Vijay Wadettiwar, MLC Satej Patil, and others.

<><><>ANKITA APTE,MUMBAI,MAIL,1404 HRS

GAURAV::HC EP-II 05.10.2024

**ISRAEL STRIKES TRIPOLI**

An Israeli strike targeted the northern Lebanese city of Tripoli early this morning, marking the first time the city has been hit amid ongoing tensions. This follows a series of bombardments in the suburbs of Beirut, as Israeli forces attempt to conduct new ground attacks into southern Lebanon. The situation continues to escalate amid rising hostilities in the region. Israel has intensified its airstrikes on Lebanon, expanding operations beyond the Israel-Lebanon border where it had engaged in limited exchanges of fire with Hezbollah. Recent bombardments have targeted Hezbollah strongholds in southern Beirut. Israel claims to have struck Hezbollah’s intelligence headquarters and has reportedly eliminated significant members of the group's leadership, including Secretary General Sayyed Hassan Nasrallah. Lebanon's government said, more than 1.2 million people have been displaced due to the conflict.

**DRDO- VSHORADS**

Defence Research and Development Organisation (DRDO) has successfully conducted three flight tests of the 4th Generation Very Short Range Air Defence System (VSHORADS) at the Pokhran Field Firing Ranges in Rajasthan. The tests, conducted in the last two days, were carried out against high-speed targets, demonstrating very critical parameters of maximum range and maximum altitude interception. The Ministry of Defence, in a statement, said that these development trials showcased the repeatability of the hit-to-kill capability of the weapon system in various target engagement scenarios covering approaching, receding, and crossing modes. VSHORADS is a Man Portable Air Defence System designed and developed indigenously by Research Centre Imarat (RCI) in collaboration with other DRDO laboratories and Development cum Production Partners. The three Services have been associated with the project right from the beginning and participated during the developmental trials. Defence Minister Rajnath Singh has congratulated DRDO, the Armed Forces, and the industry involved in the successful development trials. He said this new missile, equipped with modern technologies, will give a further technological boost to the Armed Forces against aerial threats.

<><> Anand 1751 HRS